స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 78 సంచిక 39 28-9-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-







వీరప్ప మొయిలీని...

# ఆంధ్రాకు పంపడంలో అంతర్యమేమిటో?

ఎఐసిసి పునర్వ్యవస్థీకరణలో భాగంగా రాష్ట్ర పరిశీలకుడిని కూడా మార్చేశారు సోనియాగాంధీ. దిగ్విజయ్ సింగ్‌ను ప్రక్కకు తప్పించి, ఆయన స్థానంలో వీరప్పమొయిలీకి బాధ్యత అప్ప చెప్పారు. డిగ్గీ రాజా గారికి ఉద్వాసన ఖాయం అన్న వార్తలు గత కొంత కాలం నుంచి విన్పడుతూ వుండినాయి. ముఖ్యమంత్రి వైఎస్ అంటే గిట్టని వారంతా ఆయన ఎప్పుడెప్పుడు పోతాడా అని ఎదురు చూస్తూ వుండినారు. ఢిల్లీ నుంచి పరిశీలకులుగా వచ్చే వారిని తనకు బానిసలుగా మార్చుకోవడంలో ముఖ్యమంత్రి వైఎస్ ప్రతిభ అంతా ఇంతా కాదు. ఒక్కో నేతకు ఒక్కొక్క బలహీనత వుంటుంది. దాన్ని కనిపెట్టి, కీలెరిగి వాత పెట్టడం వైఎస్‌కు వెన్నతో పెట్టిన విద్య. గతంలో గులాం నబీ అజాద్, వాయిలార్ రవి లను తనకు గులాములుగా మార్చుకున్నాడు. ఒక దశలో కాశ్మీర్ ముఖ్యమంత్రిత్వం కంటే తనకు ఆంధ్ర వ్యవహారాల పెత్తనమే బాగుందని భావించారట గులాం నబీ అజాద్. దాన్నిబట్టే ఇక్కడ ఎన్నిరూపాల గిట్టుబాట్లు లభించి



వుంటాయో అర్థం చేసుకోవచ్చు. మూడేళ్ల తర్వాత కూడా ఆయన ఆంధ్రతో సంబంధాలు కొనసాగిస్తూనే వున్నాడు. ఇక్కడ నుంచి చాలా మంది నేతలు, కొందరు మహిళా నాయకురాళ్లు తరచు శ్రీనగర్ సందర్శిస్తూ వుంటారని వినికిడి. వారికక్కడ సైనిక లాంఛనాలతో రాచ మర్యాదలు జరుగుతుంటాయట.

వాయిలార్ రవి విషయం చెప్పనే పని లేదు. పొరపాటున కూడా తన వద్ద వైఎస్ వ్యతిరేక ప్రస్తావన అనుమతించే వాడు కాదాయన. ఎఐసిసి ఆఫీసులో ఆయన గది ఎప్పుడూ కళకళలాడుతూ వుండేది.

దిగ్విజయ్ పరిస్థితి వేరు. పదేళ్ల పాటు మధ్యప్రదేశ్ వంటి విశాలమైన రాష్ట్రానికి ముఖ్యమంత్రిత్వం నెరిపిన వాడు. రాజకీయాలలో చాలా అనుభవం వుంది. మహా మేధావి. అవతలి వాడు ఆవలిస్తే పేగులు లెక్క పెట్టగల సమర్థత. పైగా తన ప్రాంతానికి చిన్నపాటి రాజు. అందువల్ల ఆయన

తరువాయి 14వ పేజీలో

## సమాల్ నోరు నొక్కిన అధికారులు

రాష్ట్ర ప్రభుత్వ అవినీతి విశ్వరూపాన్ని నివేదిక రూపంలో బయట పెట్టి, సంచలనం సృష్టించిన రామ చంద్ర సమాల్ ఇప్పుడు ఎవరికీ దొరకకుండా అదృశ్యమై పోయారు. సైనిక్‌పురి లోని తన ఇంటి ముందు గుంపు కట్టిన మీడియా ప్రతినిధులకు ఇప్పుడే వస్తానని చెప్పి వెళ్లిన సమాల్, అటు నుంచి అటే భువనేశ్వర్ వెళ్లి పోయారు. మళ్లీ తిరిగి రాలేదు. ఆయన ఉన్నట్లుండి అదృశ్యం కావడం వెనుక ఒరిస్సాకు చెందిన ఇద్దరు ఐఎఎస్ అధికారుల ప్రమేయం ఉందని చెప్తున్నారు. జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పొలిటికల్ కార్యదర్శి స్థాయిలో ఉన్న చిత్తరంజన్ బిశ్వాల్, మరొక ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రియదర్శి దాస్‌లిద్దరూ



సమాల్‌పై తీవ్ర వత్తిడి తెచ్చారట. ప్రభుత్వంతో మనకు పేచీ ఎందుకు, అవినీతి రూపు మాపడం మన ఒక్కరి తరం అవుతుందా, జరిగిందేదో జరిగింది, ఇకనైనా ఊరకుండి పొండి అని చెవిలో ఇల్లు కట్టుకొని పోరారట. వారిద్దరూ కలసి సమాల్‌ను లొంగదీయడం వెనుక ముఖ్యమంత్రి ప్రోద్బలం ఉందని సెక్రటరియేట్ వర్గాలు గుస గుస లాడుతున్నాయి. గత మూడే

తరువాయి 14వ పేజీలో




## చింతామోహన్‌కు మంత్రిత్వ కానుక

కేంద్రమంత్రి వర్గంలో కొద్దిపాటి మార్పులు ఖాయమని ఇంద్రప్రస్థ వేగుల వర్తమానం. అవంటూ జరిగితే మాత్రం తిరుపతి ఎంపి చింతామోహన్‌కు మంత్రిత్వ యోగం ఖాయం అని రాజకీయ పరిశీలకుల ఊహాగానం.



ఢిల్లీ రాజకీయాలు ఊసరవెల్లి వలే రంగులు మార్చుకొంటున్నాయి. మధ్యంతర మబ్బులు దట్టంగా క్రమ్ముకొంటున్నాయి. వామ పక్షాలు యుపిఎ సర్కారు కొంప ముంచుతాయో, తేలుస్తాయా అన్నది చిలక ప్రశ్న మాదిరి తయారైంది. ఎవరికి తోచిన సమాధానాలు వారు చెప్పుకొంటున్నారు. అయితే, ప్రకాశ్‌కారత్ బుర్రలో పురుగు తొలచి, ఉన్నపళంగా మన్మోహనుడి కుర్చీక్రింద కాళ్లు లాగేసినా, అదేదో ఉరుములేని పిడుగు మాదిరి బిత్తరపోకుండా అన్నిటికీ సిద్ధంగా ఉండాలన్నది సోనియా అంతరంగమని చెప్తున్నారు. దానిలో భాగమే ఏఐసిసి పునర్వ్యవస్థీకరణ, మంత్రివర్గ విస్తరణ. ఏఐసిసి ముచ్చట తీర్చేసిందామె. రాహుల్ గాంధీకి యువరాజ పట్టాభిషేకం నిర్విఘ్నంగా జరిగిపోయింది. ఆ సందట్లోనే మంత్రివర్గ విస్తరణ సమారాధన కూడా

తరువాయి 14వ పేజీలో



# ఆనంవారి అహంకార ఫలితమే - అనంతసాగరంలో కొమ్మికి అవమానం!

ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడును మరొకసారి అవమానించి ఆనందపడ్డారు కాంగ్రెస్ వాదులు. గత శాసనసభ ఎన్నికల నాటి నుంచి కాంగ్రెస్‌వాదులకు, మరీ ముఖ్యంగా ఆనం వర్గానికి ఇదొక వినోద క్రీడగా మారింది. సాటి ఎమ్మెల్యేగా కాదు, అసలు ఆయన్ను ఒక మనిషిగా కూడా చూడడానికి ఇష్టపడడం లేదు. తమ అనుచరులు, అధికారులను కూడా ఇష్టపడనివ్వడం లేదు. వారి కుసంస్కార క్రీడకు తాజా ఉదాహరణ అనంతసాగరం రగడ.

ఇందిరమ్మ సంబరాలు ఏ నియోజకవర్గంలో ఆ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరగాలని ప్రభుత్వ ఉత్తర్వు. కానీ ఆత్మకూరు విషయంలో మాత్రం ఎమ్మెల్యేతో సంబంధం లేకుండా కార్యక్రమాలు నడిపిస్తున్నారు. లాంచన ప్రాయంగా ఎమ్మెల్యేను పిలుస్తున్నారు. అట్లానే అనంతసాగరంలో 23వ తేదీ సభ ఏర్పాటైంది. జిల్లా మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మను కూడా పిలిచారు. జిల్లా పరిషత్ ఛైర్మెన్ కాకాణి గోవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే కూడా వచ్చారు. అయితే ఆయన్ను పక్కన పెట్టి, మండలాధ్యక్షుడు బుట్టి పట్టాభి రామిరెడ్డిని అధ్యక్షత వహించమని పిలిచారు. కనీసం సర్పంచ్ కూడా కాని రమణారెడ్డి అనే స్థానిక రౌడీని కూడా వేదిక ఎక్కించారు. ఎమ్మెల్యేని నేను ఉండగా మండలాధ్యక్షుడికి పెత్తనం ఏమిటని అడిగాడు కొమ్మి. అంతే ఈ రౌడీ రంగంలోకి దిగాడు. పచ్చి బూతులు తిడుతూ వీరంగం సృష్టించాడు. వేదిక మీదనే ఉన్న జిల్లా మంత్రి రాజ్యలక్ష్మి బిత్తరపోయి నిరుత్తరాలై కూర్చుండి పోయారు. జిల్లా పరిషత్ ఛైర్మెన్‌కు ముందుగానే ఆనం సోదరుల నుంచి ఆదేశాలున్నట్లున్నాయి - ఆయన పట్టీ పట్టనట్లు వుండి పోయాడు. దానితో ఆ



సహనం చూపిన కొమ్మి

రౌడీ వర్గానికి హద్దులు చెరిగిపోయాయి. ఎమ్మెల్యే పంచె లాగి అవమానించడానికి ప్రయత్నించాడు. దానితో సభలో తీవ్ర గందగోళం రేగి, ఇందిరమ్మ మంజూరు పత్రాల కోసం వచ్చిన మహిళలంతా లేచి వెళ్లి పోసాగారు. అయితే పరిస్థితి అంత హీనంగా మారుతున్న సభలో వున్న పోలీసులలో కానీ, ఆర్‌డిఓ వంటి అధికారులలో కానీ వులుకు పలుకు లేదు. కొమ్మి లక్ష్మయ్యనాయుడుకు ఎమ్మెల్యేగా గౌరవం ఇవ్వక పోతే పోయారు, కనీసం ఒక మనిషిగా అయినా చూడాలన్న విచక్షణ కోల్పోయి ప్రవర్తించారు అధికారులు, పోలీసులు. వేదికమీద మంత్రి రాజ్యలక్ష్మి వుండటంతో, తనకు అంత అవమానం జరుగుతున్నా దిగమ్రింగి, ఆ రౌడీ చేష్టలను సహించాడు కొమ్మి. ఆయన తన సహజసిద్ధ ఆవేశంతో రెచ్చిపోయి వుంటే, తన మనషులనూ రంగంలోకి దింపి, నిరసనకు పూనుకొని వుంటే అక్కడ ఎటువంటి అరాచక పరిస్థితి ఏర్పడి వుండేదో ఊహించలేము.

ఆ ప్రక్క రోజు పొదలకూరులో జరిగిన ఇందిరమ్మ సభ విషయంలోనూ ఆనం ఆదేశాలను తూచా తప్పకుండా పాటించినట్లున్నాడు జిల్లా పరిషత్ ఛైర్మెన్. ఈ సభకు నెల్లూరు నుంచి నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానంద రెడ్డిని తోడు తెచ్చుకున్నాడు. పొదలకూరులో కొమ్మి ప్రభావం జాస్తి కాబట్టి, మండల స్థాయి రౌడీలు చాలరని జిల్లా రౌడీ హోదాలో వివేకాను పిలిచారేమో తెలియదు. ఒక ప్రక్క స్థానిక ఎమ్మెల్యేతో సంబంధం లేకుండా, మండలాధ్యక్షుల పెత్తనంలో సభలు జరిపిస్తూ, ఏ సంబంధం లేని నెల్లూరు ఎమ్మెల్యేను పొదలకూరుకు రప్పించడంలో రౌడీ దురుద్దేశాలు తప్ప మరేమి వుంటాయి చెప్పండి?

రాజకీయాలలో స్నేహితాలు, శతృత్వాలు శాశ్వతం కాదు. ఉత్థాన,

తొరవ 14వ పేజీలో

## ఫోటో కార్నర్



కావలిలో జరిగిన ఇందిరమ్మ సంబరాల్లో పాల్గొని ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి.



నర్రవాడలో జరిగిన భూపోరాట ఉద్యమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ, జిల్లా కార్యదర్శి పముజుల దశరథరామయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వై.టి.నాయుడు.

### మూగ, చెవిటి పిల్లలకు చేయూతనిస్తున్న

# శ్రీహిత స్పీచ్ అండ్ హియరింగ్ క్లినిక్

అందరు పిల్లలలాగే ఆడుతూ పాడుతూ కేరింతలు కొట్టాల్సిన వారు శారీరక లోపం కారణంగా మిగతా పిల్లలతో కలవలేక, మాట్లాడలేక, సరిగా వినపడక, శారీరకంగా అంగవికలురైన వారు, మానసిక వికలాంగులు ఎంతో మంది మనకు తారసపడుతుంటారు. చిన్న వయసులోనే వినపడక, మాటలు రాక ఆ చిన్నారులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. అలాంటి పిల్లలను అక్కున చేర్చుకొని అత్యాధునిక



బధిరులకు చికిత్స చేస్తున్న డాక్టర్ హుస్సేన్‌బాష.

పద్ధతులలో వారికి శిక్షణనిచ్చి వారిలో మార్పు తెచ్చేందుకు కృషి చేస్తుంది శ్రీహిత సెంటర్ ఫర్ న్యూరో సైకలాజికల్ డెవలప్‌మెంట్ స్పీచ్ అండ్ హియరింగ్ క్లినిక్. పొగతోటలో ఏర్పాటు చేసివుండే ఈ క్లినిక్ ద్వారా స్పీచ్ థెరఫీ, బిహేవియర్ థెరఫీ, స్పెషల్ ఎడ్యుకేషనల్ కార్యక్రమాలు నిర్వహిస్తూ మాటలు రాని, వినపడని పిల్లలను తీర్చి దిద్దుతుంది. గతంలో మూగవారు, చెవిటివారు, సమాజంలో మిగతా వారితో కలవలేక దూరంగా వుండేవారని, ఈ అత్యాధునిక థెరఫీ ద్వారా వారు అందరిలాగే వినడం, మాట్లాడే విధంగా చేయగలుగుతున్నట్లు శ్రీహిత స్పీచ్ అండ్ హియరింగ్ క్లినిక్ నిర్వాహకులు స్పీచ్ థెరఫిస్ట్ హుస్సేన్ బాషా చెబుతున్నారు. చిన్న వయసులోనే పిల్లలు మాట్లాడుతున్నారా, వినగలుగుతున్నారా లేదా పరిశీలించి వారికి స్పీచ్ థెరఫీ, ఎర్లీ ఐడెంటిఫికేషన్ ప్రోగ్రామ్ ద్వారా మాట్లాడేలా, వినగలిగేలా చేయవచ్చున్నారు. మానసిక వికలాంగులైన పిల్లలకు ఐక్యూ పరీక్షలు నిర్వహించి వారి మానసిక పరిస్థితిని అంచనా వేసి బిహేవియర్ మాడిఫికేషన్‌తో మార్పు తేవచ్చున్నారు. పిల్లలకు ప్రత్యేక విద్య అందించడంతో పాటు హాస్టల్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు.

# నేటి యువత కోసం ఎంజిబి హబ్!

బజాజ్ కంపెనీ, టాటా సంస్థలు తయారుచేసే ద్విచక్ర వాహనాలు, కార్లు, వ్యాన్‌లను జిల్లా వాసులకు అందిస్తూ కొత్త వాహనాలను ఎప్పటికప్పుడు మార్కెట్ చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా వాహన వినియోగదారుల ఆదరాభిమానాలను చూరగొంటున్న సంస్థ ఎంజి బ్రదర్స్. దర్గామిట్టలో ప్రధాన షోరూమ్‌ను కలిగివుండే ఎంజి బ్రదర్స్ సంస్థ ఆగస్టు 23న రామ్మూర్తి నగర్ మిని బైపాస్-రోడ్డులో ఎంజి బ్రదర్స్ డిటిఎస్‌ఐ హబ్‌ను నెలకొల్పింది. ఈ హబ్‌లో కేవలం బజాజ్ కంపెనీ ఉత్పత్తి చేసే బైక్‌లు మాత్రమే అందుబాటులో వుంటాయి. 150సిసి, 180సిసి, డిటిఎస్‌ఐ పల్సర్ బైక్‌లు యువతను ఆకర్షించే రంగుల్లో వున్నాయి. డిస్కబ్రేకులు, టెలిస్కోపిక్, హైడ్రాలిక్ షాక్‌ఎబ్జార్బర్స్‌తో సౌకర్యవంతంగా వుండే ప్రయాణం ఈ బైక్‌ల ప్రత్యేకతని షోరూం నిర్వాహకులు ఎం.గోపాలకృష్ణ చెబుతున్నారు. డిస్కాన్ 135 సిసి, డిటిఎస్‌ఐ ఇంజన్ గల బైక్ ఫ్యామిలీకి బాగా సౌకర్యంగా వుంటుంది. అలాగే మహిళలకు అనువుగా వుండేందుకు బజాజ్ కంపెనీ క్రిస్టల్ పేరుతో అందిస్తున్న స్కూటర్‌లో అనేక సౌకర్యాలున్నాయి. ఒకే 'కీ'ని ఉపయోగించి స్టార్ట్ చేయడంతో పాటు పెట్రోల్ ట్యాంకు ఓపెన్ చేసే సదుపాయం, ఇతరత్రా సౌకర్యాలు కలిగి వుంది. బజాజ్ కంపెనీ నూతనంగా తయారు చేసిన మరో కొత్త బైక్ ఎక్స్‌సిడి 125 సిసిని ఈనెల 23వ తేదీన బజాజ్ డిటిఎస్‌ఐ హబ్‌లో విడుదల చేశారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ రమేష్ ముఖ్య అతిధిగా విచ్చేసి ఈ బైక్‌ను లాంఛనంగా ప్రారంభించారు. షోరూం నిర్వాహకులు గంగాధరం, ఆయన కుమారులు గోపాలకృష్ణ, రాఘవేంద్రలు ఈ సందర్భంగా కొత్త వాహనం విశేషాలను తెలియజేశారు. బజాజ్ కంపెనీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఎక్స్‌సిడి మోటార్‌సైకిల్‌ను అందరికీ అందుబాటులో వుండేలా తయారుచేయడం జరిగిందన్నారు. వంద కిలోమీటర్లకు పైగా మైలేజ్ వస్తుందని కంపెనీ ప్రకటించిందని చెప్పారు. నెల్లూరు రోడ్లపై ఎంత తక్కువ వేసుకున్నా 80కిలోమీటర్ల మైలేజ్ వస్తుందని చెప్పారు. కొత్త వాహనాలపై మోజు వుండేవారు ఎక్స్‌సిడి బైక్‌ను కొనుగోలు చేసి చూడవచ్చు.



ఎంజిబి హబ్‌లో ఎక్స్‌సిడి 125 బైక్‌ను విడుదల చేస్తున్న రవాణాశాఖాధికారి రమేష్.

ఉద్యానవన శాఖలో...

# పుట్టికెక్కిన అభివృద్ధి పథకాలు!

జిల్లాలో వ్యవసాయానికి యోగ్యం లేని భూములను ఉద్యానవనాలుగా చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల ఆకుకూరలు, పూల తోటలు, పండ్ల తోటల పెంపకానికి శ్రీకారం చుట్టింది. కాని ఉద్యానవన శాఖాధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలు సరిగ్గా అమలు జరగడం లేదు. దీంతో ప్రభుత్వ లక్ష్యాలు నీరు గారి పోతున్నాయి. రైతులకు అందాల్సిన సబ్సిడీ నిధులు కూడా ఇంతవరకు అందజేయ లేదు. 2006-07 సంవత్సరంలో మంజూరు చేసిన పథకాలకు సబ్సిడీ నిధులు ఇంకా అందలేదు.

## అధికారులు పట్టించుకోలేదు!

అరటి తోటల విస్తరణ పథకం మంజూరు చేసిన ఉద్యానవనశాఖ అధికారులు అనంతరం తోట పెంపకం గురించి పట్టించుకోలేదు. తొలుత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న దగ్గర నుంచి మంజూరు చేసే వరకు ఆ



శాఖ మండలస్థాయి అధికారి లంచాలు తీసుకున్నారు. సబ్సిడీ నిధులు ఎప్పుడు అందజేస్తారని ప్రశ్నిస్తే అదిగో, ఇదిగో అని కాలయాపన చేస్తున్నారు.

**నెల్లూరు లక్ష్మమ్మ,** దేవీస్‌పేట

తోటల పెంపకం రైతులకు లాభదాయకం అయినందున రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవనరంగానికి అధిక ప్రాధాన్యత నిస్తుంది. వివిధ పథకాల ద్వారా పండ్ల తోటల పెంపకం, సంకర జాతి కూరగాయలు, పూలతోటల పెంపకం, సుగంధ ద్రవ్యాలు, క్షేత్ర నిర్వహణ, పంట కోత అనంతరం యాజమాన్యం మార్కెటింగ్, అరటి ఉత్పత్తి శిక్షణ వంటి ముఖ్యమైన కార్యక్రమాలను ప్రోత్సహిస్తుంది ప్రభుత్వం.

జిల్లాలో మామిడి, నిమ్మ అరటి వంటి పండ్ల తోటలు విస్తారంగా వున్నాయి. వీటిలో ఉత్పాదకతలను మెరుగుపరిచేందుకు 50శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుంది. పండ్ల తోటల అభివృద్ధికి, కూరగాయలు, దుంపపంటలకు 50శాతం సబ్సిడీ, సుగంధ ద్రవ్యాల సమగ్ర అభివృద్ధికి 30శాతం, పూలతోటల అభివృద్ధికి 50శాతం సబ్సిడీ నిధులు మంజూరవుతాయి. 2006-07 ఆర్థిక సంవత్సరంలో 166.5లక్షల రూపాయల వ్యయంతో 1228 హెక్టార్లలో వివిధ రకాల పంటలు వేసారు.

2007-08 ఆర్థిక సంవత్సరంలో 618లక్షల రూపాయల వ్యయంతో 2930 హెక్టార్లలో వివిధ రకాల పంటలు, వానపాముల పెంపకం చేపట్టాలని ప్రణాళికలు తయారుచేశారు.



అదేవిధంగా 3454 మంది రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించాలని కూడా నిర్ణయించారు.

రాష్ట్ర ఉద్యానమిషన్ ద్వారా అమలు చేసే ఈ పథకాలకు ఒక రైతుకు 10 ఎకరాలకు మించకుండా మాత్రమే సహాయం అందజేయాలి. సన్నకారు, చిన్నకారు, ఎస్సీ, ఎస్టీలకు చెందిన రైతులకు ఈ పథకంలో ప్రాధాన్యత ఇవ్వాల్సి వుంటుంది. తోటలు పెంచుకోదలచిన వారికి, పండించుకోదలచిన వారు భూమిపై హక్కు కలిగి పట్టాదారు పాస్ బుక్ వుండాలి. రెండు, మూడు సంవత్సరాలలో రాయితీ పొందాలంటే మొదటి సంవత్సరం వేసిన మొక్కలలో 75 శాతం మొక్కలు బ్రతికి వుండాలి.

మామిడికి ఒక హెక్టారుకు మొదటి సంవత్సరం 8670 రూపాయలు, రెండవ సంవత్సరం 3674 రూపాయలు, మూడవ సంవత్సరం 5645 రూపాయలు సబ్సిడీ కింద అందజేస్తారు. బత్తాయికి తొలి విడత 11250 రూపాయలు, రెండవ సంవత్సరం 4500 రూపాయలు, మూడవ సంవత్సరం 6750 రూపాయలు, సపోటా మొదటి సంవత్సరం 6488 రూపాయలు, రెండవ సంవత్సరం 2595 రూపాయలు, మూడవ సంవత్సరం 6750 రూపాయలు, అరటికి మొదట సంవత్సరం 7500 రూపాయలు, రెండవ సంవత్సరం 3000 రూపాయలు, మూడవ సంవత్సరం 4500 రూపాయలు రైతులకు అందజేయాలి. వర్మి కంపోస్టు యూనిట్‌కు 15వేల రూపాయల వరకూ రాయితీ వుంటుంది. ఈ యూనిట్ ఏర్పాటు చేసే రైతుకు తప్పనిసరిగా పండ్ల తోటలు వుండాలన్న నిబంధన వుంది.

జిల్లా ఉద్యానవన శాఖాధికారులు పథకాలు మంజూరు చేయడంలో ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శక సూత్రాలను అమలు చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రైతులకు పథకాలు మంజూరు చేయడంతో పాటు వేసిన పంటలు ఎలా వున్నాయి, వీటివల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి అనేది ఒక్కసారి కూడా గ్రామాలలోని రైతుల వద్దకు వెళ్లి విచారించడం లేదు. కేవలం పట్టణ ప్రాంతాలలోని కార్యాలయాలలో వుంటూ ఫోన్‌ల ద్వారా కిందిస్థాయి సిబ్బంది నుండి సమాచారం తెప్పించుకుంటున్నారు. ఉద్యానవన శాఖ అమలు చేస్తున్న వివిధ పథకాలను పరిశీలించేందుకు "జమీన్‌రైతు" విలేకరుల బృందం తోటపల్లి గూడూరు మండలం, ఇందుకూరుపేట మండలంలోని దేవీస్‌పేట గ్రామాలకు వెళ్లి రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది.

ఉద్యానవన శాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పరిశీలించి, రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు ఉద్యానవన శాఖాధికారులు జిల్లావ్యాప్తంగా ఎనిమిది మంది వున్నారు. వీరిలో ఒక్కొక్కరికి ఐదు మండలాలు కేటాయించారు. అయితే ఈ ఉద్యానవన శాఖాధికారులు వారికి కేటాయించిన ఏ మండలంలో కూడా సక్రమంగా విధులు నిర్వహించడం లేదు. జిల్లా అధికారులు పథకాలు మంజూరు చేసి చేతులు దులుపుకుంటుంటే, మండల స్థాయిలో పనిచేసే అధికారులు స్వంత పనులపై షికార్లు చేస్తున్నారు. ఫలితంగా రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు.

ఇందుకూరుపేట మండలం దేవీస్‌పేటలో తమ్మిరెడ్డి వెంకటరమణయ్య, నెట్టంబాక సులోచన, నెల్లూరు వెంకటరమణమ్మలకు అరటి తోటల విస్తరణ పథకాలు గత సంవత్సరం మంజూరు చేశారు. మండలంలో సుమారు 140 మంది రైతులకు అరటి తోటల విస్తరణ పథకం మంజూరయ్యింది. ఈ పథకం కింద హెక్టారుకు 10వేల రూపాయలు వరకు సబ్సిడీ నిధులు ఇవ్వాల్సి వుంటుంది.

పురుగుమందులు, మొక్కలు సరఫరా చేసేందుకు రైతులు చెల్లించాల్సిన వాటా ముందుగానే ఉద్యానవన శాఖాధికారులకు చెల్లించారు రైతులు. సొసైటీ ద్వారా పురుగు మందులు, ఎరువులు తీసుకుంటేనే సబ్సిడీ నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అధికారులు చెప్పడంతో తప్పనిసరిగా కొనుగోలు చేశామంటున్నారు ఈ ప్రాంతం రైతులు. సొసైటీలు కొనుగోలు చేసిన మందులు నాసిరకంగా వుండడం వల్ల కొన్ని మొక్కలు కుళ్లిపోయాయని రైతులు వాపోతున్నారు.

అరటిమొక్కలు నాటి ఇప్పటికి ఆరునెలలు పూర్తయినా పథకాలు మంజూరు చేసిన ఉద్యానవనశాఖ అధికారులు, సిబ్బంది పత్తా లేకుండా పోయారని అంటున్నారు. మండల స్థాయిలో వున్న అధికారులను కలుద్దామని వెళ్లిన

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇప్పిస్తాం!

అరటి తోటల విస్తరణ పథకానికి సంబంధించి లబ్దిదారులకు అందించాల్సిన సబ్సిడి నిధులు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో ప్రోగ్రాం



ఏర్పాటు చేసి అందిస్తాం. సబ్సిడీ నిధులు గురించి లబ్దిదారులు అనుమానం వ్యక్తం చేయాల్సిన అవసరం లేదు. ఎమ్మెల్యేల పర్యటనకు సంబంధించి తేదీల కోసం ఎదురుచూస్తున్నాం.

**హనుమంతరావు**

అసిస్టెంటు డైరెక్టర్, ఉద్యానవన శాఖ

రైతులకు క్యాంపులకు వెళ్లారని సమాధానం వస్తుంది. అసలు సబ్సిడీ నిధులు మంజూరవుతున్నాయా? లేక స్వాహా జరిగిందా? అని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రికార్డులలో మాత్రం గత సంవత్సరం మంజూరు చేసిన పథకాలకు నిధులు మంజూరు చేసినట్లు పొందుపరచడంతో పాటు, ఉన్నతాధికారులకు లబ్దిదారుల జాబితాలను కూడా సమర్పించారు.

పండ్లతోటల పెంపకం, విస్తరణ

తొరవ 14వ పేజీలో

## అధికారులు అడ్రస్ లేరు!



అరటి తోటల విస్తరణ పథకం మంజూరు చేసిన ఉద్యానవనశాఖ అధికారులు ఇంతవరకు అడ్రస్ లేరు. ఐదు నెలల క్రితం అరటి మొక్కలు నాటాం. అవి మరో 4నెలల్లో కోతకు వస్తాయి. అధికారులు ఇంతవరకు ఒక్కపైసా కూడా సబ్సిడీ నిధులు అందజేయలేదు. అధికారుల చుట్టూ తిరిగి తిరిగి విసుగు వచ్చింది. గత్యంతరం లేక బయట అప్పులు చేసి పెట్టుబడులు పెట్టాం.

**తమ్మిరెడ్డి వెంకటరమణయ్య**

దేవీస్‌పేట

## చెప్పలరిగేలా తిరిగాను!



అరటి తోటల విస్తరణ పథకం కింద మంజూరైన సబ్సిడీ నిధుల కోసం ఆ శాఖ కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరిగాను. అయినా కూడా అధికారులు స్పందించలేదు. తిరిగే ఓపిక లేక మిన్నకుండి పోయాను. ఐదు నెలల క్రితం పథకం మంజూరు చేస్తే ఇప్పటి వరకూ నిధులు అందజేయక పోతే ఎలా? ఇదే పరిస్థితి అధికారులు కొనసాగిస్తే పథకాలు నిర్వీర్యం అయ్యే ప్రమాదం వుంది.

**నెట్టెంబాక సులోచన,**

కొత్తకాలువ

## స్మశానాన్ని ఆక్రమించారు

కంచే చేను మేసినట్లు ప్రభుత్వ స్థలాన్ని పంచాయితీ వాళ్లే ఆక్రమిస్తున్న సంఘటన బుచ్చిరెడ్డిపాళెం పంచాయితీ పరిధిలోని పెద్దూరులో జరిగింది. పెద్దూరులో బెజవాడ, దొడ్ల, మేనకూరు కుటుంబాలు నివాసం వున్నాయి. అప్పట్లోనే వారు స్మశానం కోసం బాలికల పాఠశాల వెనుక మూడుఎకరాల

### కంచే చేను మేసింది

స్థలాన్ని కేటాయించారు. ఈ స్థలం అప్పటి నుంచి ఆక్రమణలకు గురై ప్రస్తుతం ఒక ఎకరం స్థలం మాత్రమే మిగిలింది. పెద్దూరుకే చెందిన మాజీ ఎంపిపి ఇప్పగుంట విజయభాస్కర్‌రెడ్డి ఈ స్థలాన్ని బాగు చేయడంతో విశాలంగా కనిపించిన ఈ స్మశాన స్థలంపై పంచాయితీ కన్ను పడింది. పట్టణంలోని చెత్తను అప్పటి నుంచి ఈ స్థలంలో తోలిస్తుండడంతో సగానికి పైగా ఆక్రమణకు గురైంది. ఇంకొన్నాళ్లు చెత్త తోలితే పూర్తిగా స్మశాన స్థలం

తరువాయి 14వ పేజీలో



వ్యవసాయరంగాభివృద్ధికి విశిష్ట సేవలందించిన శాస్త్రవేత్త రమణారెడ్డికి ఐక్యా రంగారెడ్డి స్మారక అవార్డును అందిస్తున్న ఐక్యా సోదరులు శివనారాయణరెడ్డి, జెకెరెడ్డి, జెఎస్.రెడ్డిలతో సినీరచయిత వెన్నెలకంటి, పొన్నాల రామసుబ్బారెడ్డి.

## ఆరోగ్య కేంద్రాలకు పక్కా భవనాలేవీ?

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుబంధంగా వుండే ఉప వైద్య కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించి ఇస్తామన్న ప్రభుత్వ హామీ అటకెక్కినట్లయింది. దీంతో ఉదయగిరి నియోజకవర్గంలోని ఆరు మండల కేంద్రాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుబంధంగా గ్రామీణ ప్రాంతాల్లో వుండే 60

### గ్రామీణ వైద్యానికి చేయూతేది!

ఉపకేంద్రాలకు వున్న ఒక్కదానికి సొంత భవనం లేదు. ఒక్కో ఉపకేంద్రంలో ఒక ఆరోగ్య సహాయకుడు, ఒక స్టాఫ్ నర్సు నివాసం వుండి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందించాల్సి వుంది. అయితే ఆరోగ్య కేంద్రాలకి సొంతభవనాలు లేకపోవడంతో వైద్య సిబ్బంది బాడుగ ఇళ్లలో నివాసం ఉండటమో, సమీప పట్టణాలలో నివాసం వుంటూ తమకు తోచినపుడు ఆయా గ్రామాలకు వచ్చి వెళ్తుండడంతో ప్రజలకు అందుబాటులో లేకుండా పోతు

తరువాయి 14వ పేజీలో

# రౌడీల్లా ప్రవర్తిస్తున్న హోంగార్డులు

బుచ్చిరెడ్డిపాళెం పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న హోంగార్డులు రౌడీలను తలపిస్తున్నారు. పోలీసులకు తోడుగా విధుల్లో సహాయ సహకారాలు అందించాల్సిన హోంగార్డులు బరితెగించి దౌర్జన్యాలు, దొంగతనాలకు పాల్పడుతూ పోలీసుల పరువు బజారు కీడుస్తున్నారు. బుచ్చి పోలీస్‌స్టేషన్‌లో పది మంది హోంగార్డులు పని చేస్తున్నారు. వీరికి పై అధికారుల భయం లేకుండా పోవడంతో వీరు ఆడింది ఆటగా, పాడింది పాటగా వుంది. చెల్లాయపాళెంకు చెందిన మల్లి అనే హోం గార్డు ఇటీవల రేబాలలోని బ్రాందీషాపు వద్దకు వెళ్లి రూరల్ డిఎస్పీ జీపు డ్రైవర్‌నంటూ మందు కావాలని

### శ్రుతిమించిన వ్యవహారం

బెదిరించాడు. షాపు యాజమాన్యం ఫ్రీగా మందు ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన హోంగార్డు నానా రభస చేసి అక్కడ వున్న మద్యం సీసాలను ధ్వంసం చేశాడు. పోలీసులు స్పందించి హోంగార్డును స్టేషన్‌కు తీసుకొని వచ్చినా అతను తప్పించుకోవడంతో మళ్లీ పట్టుకువచ్చి కేసు నమోదుచేశారు. మరో హోంగార్డు స్టేషన్‌లో డ్యూటీ చేస్తూ అక్కడే పార్క్‌చేసి వున్న మారుతి కారులో టేప్‌రికార్డరును దొంగిలించాడు. కారు యజమాని దీనిపై ఎస్ఐకి ఫిర్యాదు చేయగా ఎస్ఐ, హోంగార్డుకు నాలుగు తగిలించాడు. హోంగార్డులను ఏమన్నా అంటే ఇళ్లలో ఊడిగం చేయరని అధికార్లకు భయం. ఎస్పీ గారైనా స్పందించి హోం గార్డులను సంస్కరించాల్సిన అవసరం ఎంతైనా వుంది.



నెల్లూరు విఆర్ కాలేజిలో జరిగిన చిన్న గొడవను పురస్కరించుకొని నలుగురు విద్యార్థులకు టిసిలివ్వడాన్ని నిరసిస్తూ గత రెండు వారాలుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న విద్యార్థి సంఘాలు.



బోగోలు మండలం ముంగమూరు వద్ద గల ఎయిడ్స్ కేర్ అండ్ సపోర్ట్ సెంటర్‌లోని వ్యాధిగ్రస్తులకు ప్లేట్లు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న నెల్లూరు డ్యాన్స్ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకుడు బాబు. ఆసిఫ్ పాషా, అమరావతి కృష్ణారెడ్డి.

## ఘనంగా ఇందిరమ్మ సంబరాలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ సంబరాలు ఉదయగిరి నియోజకవర్గంలో లబ్ధిదారులను పరుగులు పెట్టిస్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్లు దక్కించుకునేందుకు వారు వీరు అన్న తేడా లేకుండా ప్రజలు ఎమ్మెల్యే, ప్రభుత్వాధికారుల వద్ద బారులు తీరుతున్నారు. మరోవైపు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు రెండు వందల రూపాయల పెన్షన్ కోసం ప్రభుత్వ కార్యాలయాలకు పరుగులు పెడుతున్నారు. ఎమ్మెల్యే మేకపాటి

### ఉదయగిరి ప్రత్యేకత

చంద్రశేఖర్‌రెడ్డి లబ్ధిదారుల వత్తిడికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రతి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ సంబరాల్లో ఇళ్లు, పెన్షన్ల కోసం ఆశపడే వారిలో కొందరు అనర్హులు కూడా వుండడం, వారు రాజకీయంగా కావాల్సిన వారు కావడంతో వారికెలా నచ్చచెప్పాలా అన్నది ఎమ్మెల్యేకి అంతు పట్టడం లేదు. ఇందిరమ్మ పథకం ఫలాలతో పాటు జిల్లా కలెక్టర్ రవిచంద్రను ఉదయగిరి మెట్టప్రాంత సమస్యలపై

తరువాయి 14వ పేజీలో

## సర్వశిక్షా అభియాన్ నిధుల గోల్మాల్

సర్వశిక్ష అభియాన్ పథకం కింద పాఠశాలలకు మంజూరైన నిధులు ఆత్మకూరు మండలంలో పక్కదారి పట్టాయి. పెద్ద ఎత్తున అవకతవకలు, అక్రమాలు చోటు చేసుకున్నాయి. ప్రతి పాఠశాలకు సైన్స్ కిట్స్‌ను కొనుగోలు చేసేందుకు 34,900 రూపాయలు మంజూరు చేశారు. ఈ నిధులతో కొనుగోలు చేసిన వస్తువుల బిల్లులపై వుండే ధరకు, సామాగ్రి విలువకు పొంతన లేకుండా వుంది. అసలు వస్తువు విలువకన్నా పది రెట్లు అధికంగా చూపిస్తూ అయ్యోర్లు జోరుగా బిల్లులు చేసుకుంటున్నారు. ఈ వ్యవహారంలో వాటా దక్కని అయ్యోర్లు ఈ బిల్లులపై వున్న అడ్రసు సత్యా ప్రింటింగ్ ప్రెస్, చాకలివీధి, నెల్లూరు అని

### ఆత్మకూరులో వెలుగు చూసిన నిజం

వుండగా; దీని ప్రకారం ఆచూకీ తీస్తే అదంతా బినామీ పేరని, ఆ పేరుతో అసలు ప్రింటింగ్ ప్రెస్ లేదని వెలుగులోకి వచ్చింది. ముప్పై రూపాయలు కూడా విలువ చేయని రిజిస్టర్‌ను 90 రూపాయలుగా బిల్లు చేసుకున్నారు. అలాగే ఆత్మకూరు మండలంలోని వివిధ

తరువాయి 14వ పేజీలో



ది నెల్లూరు డిస్ట్రిక్ట్ వాకర్స్ అసోసియేషన్ నిర్వహించిన కలిసి నడుద్దాం‌రండి కార్యక్రమంలో డాక్టర్ అంకిరెడ్డి, డాక్టర్ శ్రీనివాసరాజు, దద్దోలు రమణయ్య, బలరామయ్య నాయుడు తదితరులున్నారు.

# కొడిగట్టిన అక్షర దీపాలు!

జిల్లాలోని 15 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల చదువు రాని వారికి చదువు నేర్పే సంకల్పంతో ప్రభుత్వం జిల్లా సాక్షరతా సమితిని ఏర్పాటు చేసింది. కాని అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఆశయం నెరవేరడం లేదు. ఎందుకంటే జిల్లా సాక్షరతా సమితి అధికారులు గ్రామీణ ప్రాంతాల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతో అక్షరాస్యత కార్యక్రమం మరుగునపడిపోయింది. జిల్లా వ్యాప్తంగా నోడల్ నిరంతర విద్యాకేంద్రం ప్రేరక్‌లు 45 మంది, ప్రేరక్‌లు 622 మంది, సహాయ ప్రేరక్‌లు 178 మందిని నియమించి నిరంతర విద్యాకేంద్రాలను ఏర్పాటు చేశారు.

వీటితోపాటు జిల్లాలో 14 బాపూజీ విజ్ఞాన కేంద్రాలు కూడా వున్నాయి. ప్రేరక్‌లకు 700 రూపాయలు, నోడల్ ప్రేరక్‌లకు 1200 రూపాయలు ప్రతినెల గౌరవ వేతనంగా చెల్లిస్తున్నారు.

నిరంతర విద్యాకేంద్రాలలో చదువు నేర్చుకోనివారికి, చదువు మధ్యలో మానేసిన వారికి సాయం కాలం సమయంలో విద్యను నేర్పించాలి. ఇందుకు అవసరమైన పుస్తకాలు, ఆటలు, క్రీడల సామగ్రిని కూడా ప్రభుత్వం సరఫరా చేసింది. ప్రభుత్వం ప్రతి సంవత్సరం లక్షలాది రూపాయలు అక్షరాస్యత కార్యక్రమానికి వ్యయం చేస్తుండగా, ఈ నిధులతో కొనుగోలు చేసిన పుస్తకాలు, ఆటలు, క్రీడల సామగ్రి కొంత నిరంతర విద్యాకేంద్రాలకు చేరగా, మరి కొన్ని వస్తువులు సాక్షరతా సమితి కార్యాలయంలో చెదలు పట్టి కన్పిస్తున్నాయి.




నెల్లూరు రామ్మూర్తినగర్‌లోని జిల్లా సాక్షరతా సమితి కార్యాలయం.

గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన విద్యాకేంద్రాలకు కేవలం దిన పత్రికలు మాత్రమే సరఫరా అవుతున్నాయి. ప్రేరక్‌లుగా నియమించిన వారికి ప్రభుత్వం మంజూరు చేసే గౌరవ వేతనం కూడా జిల్లా అధికారులు సక్రమంగా చెల్లించక పోవడంతో నిరంతర విద్యాకేంద్రాలు నిర్వహించేందుకు ఎవరూ ముందుకు రావడం లేదన్నది నగ్నసత్యం.

జిల్లా సాక్షరతా సమితి ఆధ్వర్యంలో అక్షరాస్యత, నిరంతర విద్యాకేంద్రాల పనితీరును పర్యవేక్షించేందుకు నలుగురు సూపర్‌వైజర్లున్నారు. జిల్లా మొత్తం పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో కార్యదర్శిని ప్రభుత్వం నియమించింది. ఈ శాఖకు కేవలం అక్షరాస్యత కార్యక్రమాలు తప్ప మిగిలిన కార్యక్రమాలు ఏమీ వుండవు. అయినా కూడా అధికారులు, సూపర్‌వైజర్లు అక్షరాస్యత కార్యక్రమంపై దృష్టి సారించడం లేదు.

గత నెల 25వ తేది నుంచి ఈ నెల 10వ తేది వరకు గ్రామీణ ప్రాంతాలలో విద్యా విషయక – కుటుంబం సర్వే జరిగింది. ఈ సర్వేలో కుటుంబంలోని వ్యక్తుల వివరాలు, విద్యా విషయక సమాచారం సేకరించి, సంబంధిత ప్రొఫార్మాపై కుటుంబ యజమాని సంతకం తీసుకోవాలి.

గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న వారు అధిక శాతం ప్రొఫార్మాలపై సంతకం బదులు వ్రేలి ముద్రలు వేయడం జరిగింది. దీనిని బట్టే జిల్లా సాక్షరతా సమితి కార్యక్రమాలు ఎంత బాగా అమలు జరుగుతున్నాయో, ఎంత మంది ఈ కార్యక్రమం ద్వారా చదువు నేర్చుకొన్నారో వూహించుకోవచ్చు.

జిల్లాలో ఎంత మంది నిరక్షరాస్యులున్నారు, ఇప్పటి వరకు ఎంత మందిని అక్షరాస్యులుగా చేశారన్న సమాచారం కూడా అధికారుల వద్ద లేదు.

సాక్షరతా సమితిలో పని చేసే అధికారులు ప్రతినెల క్రమం తప్పకుండా జీతభత్యాలు తీసుకుంటూ, ప్రయివేటు కార్యక్రమాలలో బిజీగా వుంటున్నారు. విద్యాశాఖ, జిల్లా కలెక్టర్ ఎవరికి కూడా "సాక్షరతా సమితి" పని తీరుపై పట్టు లేకపోవడంతో దీని కార్యకలాపాలు ఏమిటో ప్రజలకు తెలియకుండా పోతున్నాయి.

నిరంతర విద్యాకేంద్రాలకు ఆట వస్తువులు, క్రీడాసామగ్రిని టెండర్ పిలిచి, సరఫరా చేస్తారు. టెండర్ పొందిన వారి నుంచి కమీషన్లు తీసుకొని నాసిరకం క్రీడాసామగ్రి, ఆట వస్తువులు సరఫరా చేస్తున్నారు. ఈ కమీషన్ల పద్ధతి అనేక సంవత్సరాల నుంచి జిల్లా సాక్షరతా సమితిలో కొనసాగుతోంది. సాక్షరతా సమితి పని తీరు గురించి ఎవరూ పట్టించుకోక పోవడంతో అధికారులు

తరువాయి 14వ పేజీలో

# ప్రతిభ అవార్డుల ఎంపికలోనూ కిరికిరిలు!

జిల్లాలో 2006–07 విద్యా సంవత్సరంలో వివిధ ప్రభుత్వ, ప్రయివేటు హైస్కూళ్లలో 10వ తరగతి పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారులు ప్రతిభ అవార్డులకు ఎంపిక చేశారు. కాని జిల్లా విద్యాశాఖాధికారులు ప్రతిభ అవార్డుల కోసం చేసిన ఎంపికకు అనుసరించిన విధానం వివాదాస్పదంగా మారింది. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు, 7వ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన వారిని ముందుగా వరుస క్రమంలో ఎంపిక చేయాలి. అలాగే జిల్లాలోని అన్ని స్కూళ్ల నుంచి అత్యధిక మార్కులు సాధించిన వారి జాబితా ఆయా హెడ్మాస్టర్ల నుంచి తెప్పించుకోవాలి.

విద్యాశాఖాధికారులు మాత్రం స్కూళ్లతో ప్రమేయం లేకుండా రాష్ట్ర విద్యాశాఖ నుంచి వివరాలు తెప్పించుకొని ఆ జాబితా ప్రకారం ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. ఎంపిక చేసిన విద్యార్థినీ, విద్యార్థులలో అధిక శాతం ప్రయివేటు స్కూళ్లలో చదివిన వారే వున్నారు. ప్రయివేటు స్కూళ్ల యాజమాన్యాల వద్ద విద్యాశాఖాధికారులు లంచం తీసుకొని ఎంపిక చేశారన్న ప్రచారం కూడా వుంది.

10వ తరగతి పరీక్షలలో ప్రతిభ అవార్డుల కోసం 30 మందిని ఎంపిక చేయగా వారిలో ముగ్గురు తప్ప మిగిలిన విద్యార్థులందరూ ప్రయివేటు స్కూళ్లకు చెందినవారే. 7వ తరగతిలో ప్రతిభ అవార్డుల కోసం 20 మందిని ఎంపిక చేయగా వీరిలో ఒకరు తప్ప మిగిలిన విద్యార్థులందరూ ప్రయివేటు పాఠశాలలో చదివిన వారే వున్నారు. ప్రతిభ అవార్డుల కోసం ఎంపిక చేసిన 10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన వారికి సంవత్సరానికి 5వేల రూపాయలు, మూడు సంవత్సరాల పాటు అందజేస్తారు. అదేవిధంగా 7వ తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు 2,500 రూపాయలు, మూడు సంవత్సరాలపాటు విద్యాశాఖ చెల్లిస్తుంది. దీంతో అవార్డుల ఎంపిక కోసం ప్రయివేటు స్కూళ్ల యాజమాన్యం మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది.




నెల్లూరు దర్గామిట్టలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం.

10వ తరగతి పరీక్షలలో గోమతి స్కూలుకు చెందిన చింతా ప్రియాంక 578 మార్కులు సాధించగా, 563 మార్కులు సాధించిన రత్నం స్కూల్ విద్యార్థి ఓబివి హర్షకుమార్ పేరును తొలి పేరుగా చేర్చి జాబితాను తయారు చేశారు. అసలు 10వ తరగతి, 7వ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా అవార్డులు అందజేస్తారన్న విషయం జిల్లాలోని ఆయా స్కూళ్ల హెడ్మాస్టర్లకు తెలియజేయలేదు. దీనిబట్టే విద్యాశాఖ ఈ సమాచారాన్ని ఎంత గోప్యంగా వుంచిందో అర్థం చేసుకోవచ్చు.

స్కూళ్ల హెడ్మాస్టర్ల నుంచి మెరిట్ విద్యార్థుల జాబితాను తెప్పించుకుని ఎంపిక చేస్తే ఎటువంటి అపోహలకు తావు లేకుండా వుండేది. విద్యాశాఖాధికారులు తమ ఇష్టానుసారంగా ప్రతిభ అవార్డుల ఎంపిక కార్యక్రమం చేపట్టడంతో అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఎస్టీ కేటగిరిలో 3, ఎస్సీ కేటగిరిలో 3, బిసి కేటగిరిలో 6, మైనార్టీ కేటగిరిలో 3, వికలాంగుల కేటగిరిలో 3, ఓసి కేటగిరిలో 6, బాలికల కేటగిరిలో 6 మందిని ఎంపిక చేశారు.

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల కేటగిరిలకు సంబంధించి ఒక్కో కేటగిరిలో ముగ్గురిని ఎంపిక చేయగా, బిసి, ఓసి, బాలికల కేటగిరిలలో మాత్రం ఆరుగురి వంతున ఎంపిక చేయడం జరిగింది.

ప్రతిభ అవార్డుల ఎంపిక ప్రక్రియలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలను సాధించిన వారిని పరిగణనలోకి తీసుకుని ఎంపిక కార్యక్రమం చేపట్టాలి.

అయితే ఇక్కడ విద్యాశాఖాధికారులు ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు, మైనార్టీ

తరువాయి 14వ పేజీలో

# అనంతరామయ్య ఆత్మావలోకనం!

ప్రతి వ్యక్తి ఎప్పుడో కప్పుడు తన జీవితం గురించి, జయాపజయాలను గురించి, అంతర్ముఖుడై ఆలోచించుకోక తప్పదు. సుప్రసిద్ధ న్యాయవాది శ్రీ వేములపాటి అనంతరామయ్య ఎనభయ్యో పడిలో "అనంతరాముని శాంతి యాత్ర" పేరుతో స్వీయచరిత్రను సంగ్రహంగా రాసి ప్రచురించాడు. ఆయన పౌరజీవితం ప్రపంచ శాంతి ఉద్యమంతో పెనవేసుకొని పోవడం వల్ల, తనను 'శాంతి సమర సైనికుడ'ని అభివర్ణించుకోవడంవల్ల 'శాంతియాత్ర' పేరు చక్కగా సరిపోయింది.

దాదాపు అరవై సంవత్సరాలుగా నెల్లూరు పౌరజీవితంలో ప్రముఖులుగా వుండడం వల్ల, అనంతరామయ్య పాల్గొన్న అనేకానేక రాజకీయ, కార్మిక ఉద్యమాలు, న్యాయవాదిగా వృత్తి పరమైన సంఘటనలు, నెల్లూరు మునిసిపాలిటీ రాజకీయాలు మరెన్నో విషయాలు ఈ పుస్తకంలో ప్రస్తావనకు వచ్చాయి.

ఏ వ్యక్తి జీవితంలో అయినా యవ్వన ప్రాదుర్భావం, విద్యాభ్యాసం, జీవితంలో స్థిర పడడానికి చేసే సంఘర్షణ మహత్వపూర్ణమైన ఘట్టాలుగా




భావించవచ్చు. ఈ 'శాంతియాత్ర' స్వీయ చరిత్రలోనూ కావలి, నెల్లూరు, మద్రాసు, పూనాల్లో అనంతరామయ్య విద్యాభ్యాసం నాటి ముచ్చట్లు చాలా ఆసక్తికరంగా వర్ణించబడ్డాయి. చదువుకోవాలనే బలమైన కాంక్షతో మధ్య తరగతి నుంచి వచ్చిన విద్యార్థులు ఎన్నెన్ని కష్టాలు, ఇబ్బందులను అధిగమించి పట్టుదలతో అభివృద్ధిలోకి వచ్చారో గ్రహించడానికి అనంతరామయ్య జీవితమొక నిదర్శనం. ఆయన విద్యార్థిగా వున్న రోజుల్లో దేశ చరిత్రలో, స్వాతంత్ర్యోద్యమంలో ఒక క్లిష్టమైన ఘట్టం సాగుతోంది. విద్యార్థి దశలోనే బాట్లీవాలా ఉపన్యాసం, ఆమంచర్ల గంగాధరరావుతో కలిసి మార్క్సిస్టు సాహిత్యం అధ్యయనం చెయ్యటం ఆయనను వామపక్షభావాలవైపు ఆకర్షితుణ్ణి చేశాయి. జీవితం అంతా కమ్యూనిస్టు ఉద్యమం, ప్రపంచశాంతి ఉద్యమాలలో పనిచెయ్యడానికి దోహదం చేశాయి.

ఈ శాంతియాత్ర స్వీయ చరిత్రలో అనంతరామయ్య తనకు విద్యాబుద్ధులు చెప్పించిన మేనత్త భర్త డాక్టర్ అనుముల లక్ష్మీనరసయ్యను కృతజ్ఞతా భావంతో స్మరిస్తారు. నెల్లూరు సిపిఎం హైస్కూలు విద్యార్థిగా అనంతరామయ్య మొదలైన విద్యార్థులు కమ్యూనిస్టులనే సందేహంతో పోలీసులు స్కూలు హాస్టల్ మీద దాడి చెయ్యడం మొదలైన సంఘటనలు నెల్లూరు స్థానిక చరిత్రలో ప్రాముఖ్యాన్ని పొందుతాయి. క్విట్ ఇండియా ఉద్యమం సాగుతున్న సమయంలో ఆయన మద్రాసు క్రిస్టియన్



కళాశాల పార్టీ యూనిట్‌కు కార్యదర్శిగా వున్నారు. ఆనాటి ఆయన సహ విద్యార్థుల్లో సినిమా నటుడు జెమినీ గణేషన్, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడయిన పి.రామచంద్రన్, ఐక్య రాజ్యసమితి అండర్ సెక్రటరీ పదవి నిర్వహించిన ఏనుగు శ్రీనివాసులురెడ్డి మొదలైన సుప్రసిద్ధులున్నారు. కామ్రేడ్ రామచంద్రన్, అనంతరామయ్య క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని కళాశాల విద్యార్థుల ఆప్యాయతను, మేనేజ్‌మెంట్ ఆగ్రహాన్ని దండిగా సంపాదించుకొని కళాశాల నుంచి బహిష్కృతులయ్యారు. ఆ తర్వాత అనంతరామయ్యను మద్రాసులో ఏ కాలేజీలోనూ చేర్చుకోలేదు.

1943లో అనంతరామయ్య పూనా వెళ్ళి లా కోర్సులో చేరాడు. పూనాలో లా కాలేజి కమ్యూనిస్టు పార్టీ కమ్యూన్ కార్యదర్శిగా ఉంటూ పార్టీ ప్రముఖులతో పరిచయాలు పెంచుకొన్నాడు. ఈ కమ్యూన్ నిర్వహణ, కళా

**సమీక్ష**
**డాక్టర్ కాళిదాసు పురుషోత్తం**

శాల జీవితం ఈ స్వీయ చరిత్రలో ఎంతో ఆసక్తి గొలిపే విధంగా సాగుతుంది. పూనాలో సహ విద్యార్థులతో స్నేహ సంబంధాలను ఎంతో ఆర్ద్రంగా వర్ణించారు. పూనాలో ఉండగానే అజయ్‌ఘోష్, మోహన్ కుమారమంగళం, బాట్లీవాలా, రణదివే, శ్రీమతి లీలాసుందరయ్య వంటి మహనీయుల పరిచయాలు సాన్నిహిత్యం అనంతరామయ్య జీవిత గమ్యాన్ని నిర్దేశించాయి. 1943లో కలకత్తాలో జరిగిన అఖిల భారత విద్యార్థి సంఘ సభల్లో పాల్గొనడం, సరోజినీదేవి వంటి గొప్ప వారి ఉపన్యాసాలు వినే అదృష్టం కలగడం మొదలైన సంఘటనలు పాఠకుల హృదయాన్ని సూటిగా తాకుతాయి. పూనాలో ఉన్న రోజుల్లోనే బెంగాల్ కరవు నిధి వసూలు చెయ్యడం, కస్తూర్బా గాంధి మరణం వంటి సంఘటనలు జరిగాయి. ఇంత సీరియస్ రచనలో తన లా పరీక్షా ఫలితం విషయంలో

తరువ 14వ పేజీలో



